05-08-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీలో ఎవరైతే మొత్తం విశ్వమంతటికీ సేవను చేస్తారో, అనేకులను తమ సమానంగా తయారుచేస్తారో, విశ్రాంతిప్రియులుగా ఉండరో, వారే నిజాయితీపరులు"

ప్రశ్న:- బ్రాహ్మణ పిల్లలైన మీరు ఏ మాటలను ఎప్పుడూ మాట్లాడకూడదు?

జవాబు:- మాకు బ్రహ్మతో ఎటువంటి సంబంధము లేదు, మేమైతే డైరెక్ట్ గా శివబాబానే స్మృతి చేస్తాము అని బ్రాహ్మణులైన మీరు ఈ విధంగా ఎప్పుడూ అనరు. బ్రహ్మ తండ్రి లేకుండా బ్రాహ్మణులుగా పిలువబడలేరు, ఎవరికైతే బ్రహ్మతో సంబంధం ఉండదో అనగా ఎవరైతే బ్రహ్మ ముఖ వంశావళి కారో, వారు శూద్రులు అవుతారు. శూద్రులు ఎప్పుడూ దేవతలుగా అవ్వలేరు.

ఓం శాంతి. ఆత్మిక తండ్రి కూర్చొని దాదా ద్వారా అర్థం చేయిస్తారు - పిల్లలు మ్యూజియం లేక ప్రదర్శనీ యొక్క ప్రారంభోత్సవం చేయిస్తారు కానీ ప్రారంభోత్సవాన్ని అయితే అనంతమైన తండ్రి ఎప్పుడో చేసేసారు. ఇప్పుడు ఈ శాఖలు లేక బ్రాంచీలు వెలువడుతూ ఉంటాయి. పాఠశాలలు ఎన్నో కావాలి కదా. ఒకటేమో ఈ పాఠశాల, ఇందులో తండ్రి ఉంటారు, దీనికి మధుబన్ అన్న పేరును పెట్టారు. మధుబన్ లో ఎల్లప్పుడూ మురళి మ్రోగుతూ ఉంటుందని పిల్లలకు తెలుసు. ఎవరి మురళి? భగవంతునిది. మరి భగవంతుడు అయితే నిరాకారుడు. సాకార రథం ద్వారా మురళిని మ్రోగిస్తారు. వారికి భాగ్యశాలి రథము అన్న పేరును పెట్టారు. దీనిని ఎవరైనా అర్థం చేసుకోగలరు. వీరిలోకి తండ్రి ప్రవేశిస్తారు, దీనిని పిల్లలైన మీరే అర్థం చేసుకుంటారు. మిగిలినవారు ఎవరికీ రచయిత గురించి కానీ, రచన యొక్క ఆది మధ్యాంతాల గురించి కానీ తెలియదు. కేవలం గవర్నర్ మొదలైన గొప్ప వ్యక్తులు ఉంటారు, వారి చేత ప్రారంభోత్సవం చేయిస్తారు. ఈ విషయం కూడా బాబా ఎల్లప్పుడూ వ్రాస్తూ ఉంటారు - ఎవరి చేతనైతే ప్రారంభోత్సవం చేయిస్తారో, వారికి మొదట పరిచయం ఇవ్వాలి - బాబా ఏ విధంగా కొత్త ప్రపంచ స్థాపనను చేస్తారు, వారి శాఖలే ఇవి తెరవబడుతున్నాయి అని చెప్పాలి. వారి కళ్యాణం జరగాలని ఎవరో ఒకరి ద్వారా ప్రారంభింపజేయిస్తారు. తప్పకుండా తండ్రి వచ్చి ఉన్నారు అని కొంత అర్థం చేసుకోగలుగుతారు. బ్రహ్మ ద్వారా విశ్వంలో శాంతిమయమైన రాజ్యము లేక ఆది సనాతన దేవీ-దేవతా ధర్మం యొక్క స్థాపన జరుగుతోంది. దాని ప్రారంభోత్సవమైతే జరిగిపోయింది. ఇప్పుడు ఈ శాఖలు తెరుచుకుంటున్నాయి. ఏ విధంగా బ్యాంకు యొక్క బ్రాంచీలు తెరుచుకుంటూ ఉంటాయి. తండ్రే వచ్చి జ్ఞానాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. ఈ జ్ఞానం పరమపిత పరమాత్మలోనే ఉంటుంది, అందుకే వారినే జ్ఞానసాగరుడు అని అంటారు. ఆత్మిక తండ్రిలోనే ఆత్మిక జ్ఞానం ఉంది, వారు వచ్చి ఈ జ్ఞానాన్ని ఆత్మలకు ఇస్తారు. ఓ పిల్లలూ, ఓ ఆత్మలూ, మీరు స్వయాన్ని ఆత్మగా భావించండి అని అర్థం చేయిస్తారు. ఆత్మ అన్న పేరు అయితే సాధారణమైనది. మహాన్ ఆత్మ, పుణ్యాత్మ, పాపాత్మ అని అంటారు. కావున ఆత్మకు పరమపిత పరమాత్మ అయిన తండ్రి కూడా అర్థం చేయిస్తున్నారు. తండ్రి ఎందుకు వస్తారు? తప్పకుండా పిల్లలకు వారసత్వాన్ని ఇచ్చేందుకు వస్తారు. మళ్ళీ సతోప్రధాన కొత్త ప్రపంచంలోకి రావాలి. ప్రపంచ చరిత్ర-భౌగోళికము పునరావృతమవుతుంది అని అంటారు. కొత్త ప్రపంచము లేక పాత ప్రపంచము మనుష్యులదే. తండ్రి అంటారు - నేను కొత్త ప్రపంచాన్ని రచించేందుకు వచ్చాను. మనుష్యులు లేకుండా అసలు ప్రపంచమనేదే ఉండదు. కొత్త ప్రపంచంలో దేవీ-దేవతల రాజ్యం ఉండేది, ఇప్పుడు మళ్ళీ దాని స్థాపన జరుగుతోంది. ఇప్పుడు పిల్లలైన మీరు శూద్రుల నుండి బ్రాహ్మణులుగా అయ్యారు. మళ్ళీ మిమ్మల్ని బ్రాహ్మణుల నుండి దేవతలుగా తయారుచేసేందుకు వచ్చాను. మీరు వారికి వినిపించవచ్చు - తండ్రి ఈ విధంగా అర్థం చేయిస్తున్నారు. మీరు కొత్త ప్రపంచంలోకి ఎలా వెళ్ళగలరు. ఇప్పుడైతే మీ ఆత్మ పతితముగా, వికారిగా ఉంది, అదే ఇప్పుడు నిర్వికారిగా అవ్వాలి. జన్మ-జన్మాంతరాల పాపాల భారము శిరస్సుపై ఉంది. పాపాలు ఎప్పటి నుండి ప్రారంభమవుతాయి? తండ్రి ఎన్ని సంవత్సరాల కొరకు పుణ్య ఆత్మలుగా తయారుచేస్తారు? ఇది కూడా పిల్లలైన మీకు ఇప్పుడు తెలుసు. 21 జన్మలు మీరు పుణ్యాత్మగా ఉంటారు, మళ్ళీ పాపాత్మగా అవుతారు. ఎక్కడైతే పాపం ఉంటుందో, అక్కడ దుఃఖమే ఉంటుంది. పాపాలు ఏవేవి? ఇది కూడా తండ్రి తెలియజేస్తారు. ఒకటేమో, మీరు ధర్మ గ్లాని చేస్తారు. మీరు ఎంతగా పతితంగా అయిపోయారు. ఓ పతిత-పావనా రండి, అని నన్ను పిలుస్తూ వచ్చారు, కావున ఇప్పుడు నేను వచ్చాను. పావనంగా తయారుచేసే తండ్రిని మీరు నిందిస్తారు, అందుకే మీరు పాపాత్మగా అయిపోయారు. ఓ ప్రభూ, నేను జన్మ-జన్మాంతరాల పాపిని, వచ్చి పావనంగా తయారుచేయండి అని అంటారు కూడా. కనుక తండ్రి అర్థం చేయిస్తారు, ఎవరైతే అందరికన్నా ఎక్కువ జన్మలు తీసుకున్నారో, వారి అనేక జన్మల అంతిమంలోనే ప్రవేశిస్తాను. బాబా అనేక జన్మలు అని దేనినంటారు? పిల్లలూ, 84 జన్మలను అంటారు. ఎవరైతే మొట్టమొదట వచ్చారో, వారే 84

జన్మలు తీసుకుంటారు. మొదట ఈ లక్ష్మీ-నారాయణులు వస్తారు. ఇక్కడకు మీరు నరుని నుండి నారాయణునిగా అయ్యేందుకు వస్తారు. కథ కూడా సత్యనారాయణ కథనే వినిపిస్తారు. రామ-సీతగా అయ్యే కథను ఎప్పుడైనా, ఎవరైనా వినిపించారా? దానిని నిందించడం జరిగింది. తండ్రి నరుని నుండి నారాయణునిగా, నారి నుండి లక్ష్మిగా తయారుచేస్తారు. వారిని ఎప్పుడూ ఎవ్వరూ నిందించరు. తండ్రి అంటారు - నేను రాజయోగం నేర్పిస్తాను. విష్ణువు యొక్క రెండు రూపాలు ఈ లక్ష్మి-నారాయణులు. బాల్యములో వారు రాధే-కృష్ణులు. వీరు సోదరీ-సోదరులేమీ కాదు, వేర్వేరు రాజ్యాల పిల్లలుగా ఉండేవారు. వారు మహారాజ కుమారుడు, ఆమె మహారాజకుమారి, స్వయంవరం తర్వాత వారిని లక్ష్మి-నారాయణులు అని అంటారు. ఈ విషయాలన్నింటి గురించి మనుష్యులెవ్వరికీ తెలియదు. ఎవరి బుద్ధిలోనైతే కల్ప క్రితం ఈ విషయాలన్నీ కూర్చొని ఉంటాయో, వారి బుద్ధిలోనే కూర్చుంటాయి. ఈ లక్ష్మి-నారాయణులు, రాధే-కృష్ణులు మొదలైనవారందరి మందిరాలున్నాయి, విష్ణువు మందిరం కూడా ఉంది, దానిని నర-నారాయణ మందిరం అని అంటారు. మళ్ళీ లక్ష్మి-నారాయణులకు వేర్వేరు మందిరాలు కూడా ఉన్నాయి. బ్రహ్మకు కూడా మందిరము ఉంది. బ్రహ్మ దేవతాయ నమః అని అంటారు, మళ్ళీ శివ పరమాత్మాయ నమః అని అంటారు, వారు వేరైపోయారు కదా. దేవతలను ఎప్పుడైనా భగవంతుడు అని ఏమైనా అంటారా. కావున తండ్రి అర్థం చేయిస్తారు, మొదట ఎవరి ద్వారానైతే ప్రారంభోత్సవం చేయించవలసి ఉందో, వారికి అర్థం చేయించాలి, విశ్వంలో శాంతిని స్థాపన చేసేందుకు భగవంతుడు పునాదిని వేసారు, విశ్వంలో శాంతి లక్ష్మి-నారాయణుల రాజ్యంలో ఉండేది కదా. వీరు సత్యయుగానికి యజమానులుగా ఉండేవారు కదా. కావున మనుష్యులను నరుని నుండి నారాయణునిగా, నారి నుండి లక్ష్మిగా తయారుచేసే పెద్ద గాడ్లీ యూనివర్శిటీ అనగా ఈశ్వరీయ విశ్వ విద్యాలయము ఇది. విశ్వ విద్యాలయము అన్న పేరునైతే ఎంతోమంది పెట్టారు. నిజానికి అవి వరల్డ్ యూనివర్శిటీలేమీ కావు. యూనివర్స్ అనగా మొత్తం విశ్వము. మొత్తం విశ్వమంతటిలోనూ అనంతమైన తండ్రి ఒకే కాలేజీని తెరుస్తారు. మీకు తెలుసు, విశ్వంలో పావనంగా అయ్యే విశ్వ-విద్యాలయము కేవలం ఇదొక్కటే, దీనిని తండ్రి స్థాపన చేస్తారు. మనం మొత్తం విశ్వాన్ని శాంతిధామములోకి, సుఖధామములోకి తీసుకువెళ్తాము, అందుకే దీనిని ఈశ్వరీయ విశ్వ విద్యాలయము అని అంటారు. ఈశ్వరుడు వచ్చి మొత్తం విశ్వమంతటికీ ముక్తి-జీవన్ముక్తుల వారసత్వాన్ని ఇస్తారు. తండ్రి చెప్పే విషయం ఎక్కడ, వీరందరూ చెప్పే యూనివర్శిటీ విషయం ఎక్కడ. యూనివర్స్ అనగా మొత్తం ప్రపంచాన్ని పరివర్తన చేయాలి, ఇదైతే తండ్రి పని మాత్రమే. మనల్ని ఈ పేరు పెట్టుకోనివ్వరు మరియు గవర్నమెంట్ స్వయం పెట్టుకుంటుంది. దీనినైతే మీరు అర్థం చేయించాలి, అది కూడా ముందుగా అర్థం చేయించకూడదు. చెప్పండి, మా పేరే బ్రహ్మకుమారులు-కుమారీలు. ఎప్పుడైతే తండ్రి వచ్చి రథముగా చేసుకున్నారో, అప్పుడే వీరికి బ్రహ్మ అన్న పేరు వచ్చింది. ప్రజాపిత అన్న పేరు అయితే ప్రసిద్ధమైనది కదా. వారు ఎక్కడి నుండి వచ్చారు? వారి తండ్రి పేరు ఏమిటి? బ్రహ్మను దేవతగా చూపిస్తారు కదా. దేవతలకు తండ్రి అయితే తప్పకుండా పరమాత్మే అవుతారు. వారు రచయిత, బ్రహ్మను మొట్టమొదటి రచన అని అంటారు. వారి తండ్రి శివబాబా, వారంటారు - నేను వీరిలోకి ప్రవేశించి వీరి పరిచయాన్ని మీకు ఇస్తాను.

కనుక పిల్లలు, ఇది ఈశ్వరీయ మ్యూజియం అని అర్థం చేయించాలి. తండ్రి అంటారు, నన్ను పిలిచారు - ఓ పతిత-పావనా రండి, వచ్చి పతితుల నుండి పావనులుగా తయారుచేయండి. ఇప్పుడు ఓ పిల్లలూ, ఓ ఆత్మలూ, మీరు మీ తండ్రిని స్మృతి చేసినట్లయితే పతితుల నుండి పావనులుగా అయిపోతారు. మన్మనాభవ అన్న పదము గీతకు సంబంధించినది. భగవంతుడు ఒక్కరే జ్ఞాన సాగరుడు, పతిత-పావనుడు, శ్రీ కృష్ణుడు పతిత-పావనుడు కాలేరు. వారు పతిత ప్రపంచంలోకి రాలేరు. పతిత ప్రపంచంలోకి పతిత-పావనుడైన తండ్రే వస్తారు. ఇప్పుడు నన్ను స్మృతి చేసినట్లయితే పాపాలు భస్మమవుతాయి. ఇది ఎంత సహజమైన విషయము. భగవానువాచ అన్న పదమును తప్పకుండా ఉపయోగించాలి. పరమపిత పరమాత్మ అంటారు - కామ వికారము మహా శత్రువు. మొదట నిర్వికారీ ప్రపంచము ఉండేది, ఇప్పుడు వికారీ ప్రపంచము ఉంది. దుఃఖమే దుఃఖము ఉంది. నిర్వికారులుగా అయినట్లయితే ఇక సుఖమే సుఖము ఉంటుంది. కావున ఈ విషయం అర్థం చేయించాలి, భగవానువాచ - కామం మహాశత్రువు, దీనిపై విజయం పొందడం ద్వారా మీరు జగజ్జీతులుగా అవుతారు. ఒక్క తండ్రిని స్మృతి చేయండి. మేము కూడా వారిని స్మృతి చేస్తాము. ఎలాగైతే ఏదైనా కాలేజీ తెరవబడినప్పుడు, దానికి కూడా ప్రారంభోత్సవం చేయిస్తారు కదా. ఇది కూడా కాలేజీ, ఎన్నో సెంటర్లు ఉన్నాయి. సెంటర్లలో టీచర్లు నియమించబడ్డారు. టీచరు కూడా తప్పకుండా ఆలోచించాలి. బాబా కొత్త-కొత్త సెంటర్లలో మంచి-మంచి బ్రాహ్మణీలు (టీచర్ల) ను ఉంచుతారు, తద్వారా త్వరత్వరగా తమ సమానంగా తయారుచేసి మళ్ళీ సేవ చేసేందుకు వేరే సెంటర్లకు పరుగెత్తాలి. ఎవరెవరు సరైన రీతిలో మురళీని చదివి వినిపించగలరో, అర్థం చేయించగలరో గమనిస్తారు, ఇప్పుడు నీవు ఇక్కడ కూర్చొని క్లాస్ చెప్పు అని వారికి చెప్తారు. ఈ

విధంగా వారి చేత ట్రయల్ వేయించి, వారిని కూర్చోబెట్టి వేరే చోట సెంటరును తయారుచేసేందుకు మీరు వెళ్ళిపోవాలి. బ్రాహ్మణీల పని, ఒక సెంటరును తయారుచేసి, మళ్ళీ వేరే చోట సెంటరును తయారుచేయాలి. ఒక్కొక్క టీచరు 10-20 సెంటర్లను స్థాపన చేయాలి. ఎంతో సేవను చేయాలి. దుకాణాలు తెరుస్తూ వెళ్ళాలి, తమ సమానంగా తయారుచేసి అక్కడ ఎవరినో ఒకరిని నియమించి వెళ్ళాలి. ఎవరినైనా తమ సమానంగా తయారుచేసినట్లయితే, వారు వేరే సెంటర్లను తెరవగలరు అని మనసులోకి రావాలి. కానీ ఇటువంటి నిజాయితీపరులు ఎవరో అరుదుగా ఉంటారు. ఎవరైతే మొత్తం విశ్వానికి సేవ చేస్తారో వారినే నిజాయితీపరులు అని అంటారు. ఒక సెంటరును తెరిచారు, తమ సమానంగా తయారుచేసారు, మళ్ళీ వేరే స్థానంలో సేవ చేసారు. ఒక్క స్థానంలోనే ఆగిపోకూడదు. అచ్ఛా, ఎవరికైనా అర్థం చేయించలేకపోతే వేరే పని చేయండి. అందులో దేహాభిమానం రాకూడదు. నేనైతే గొప్ప ఇంటికి చెందినవాడిని, ఈ పని ఎలా చేయను... మాకు బాధ అనిపిస్తుంది. కొద్దిగా పని చేసినా కూడా ఎముకలు నొప్పిగా అనిపిస్తే, దీనిని దేహాభిమానము అని అంటారు. ఏమీ అర్థం చేసుకోరు, ఇతరుల సేవను చేయాలి కదా. అప్పుడు వారు కూడా - బాబా, ఫలానావారు మాకు అర్థం చేయించారు, మా జీవితాన్ని తయారుచేసారు అని రాయాలి. సేవ యొక్క ఋజువు లభించాలి. ఒక్కొక్కరు టీచరుగా అవ్వాలి. స్వయం కూడా రాయాలి - బాబా, మా వెనుక సంభాళించేవారు ఎంతోమంది ఉన్నారు, మేము ఎంతోమందిని తమ సమానంగా తయారుచేసాము, మేము సెంటర్లు తెరుస్తూ వెళ్ళాము. ఇటువంటి పిల్లలను పుష్పాలు అని అంటారు. సేవయే చేయకపోతే పుష్పాలుగా ఎలా అవుతారు. పుష్పాల తోట కూడా ఉంది కదా.

కావున ప్రారంభోత్సవం చేసేవారికి కూడా అర్థం చేయించాలి. మేము బ్రహ్మాకుమారులము-కుమారీలము. శూద్రుల నుండి బ్రాహ్మణులుగా అయి దేవతలుగా అవుతాము. తండ్రి ఈ బ్రాహ్మణ కులాన్ని మరియు సూర్యవంశీ-చంద్రవంశీ కులాలను స్థాపన చేస్తారు. ఈ సమయంలోనైతే అందరూ శూద్ర వర్ణానికి చెందినవారు. సత్యయుగంలో దేవతా వర్ణానికి చెందినవారిగా ఉండేవారు, తర్వాత క్షత్రియ, వైశ్య వర్ణానికి చెందినవారిగా అయ్యారు. ఎన్ని పాయింట్లను పిల్లలు మర్చిపోతారో బాబాకు తెలుసు. మొట్టమొదట బ్రాహ్మణ వర్ణము, ప్రజాపిత బ్రహ్మా యొక్క సంతానము... బ్రహ్మా ఎక్కడి నుండి వచ్చారు. ఈ బ్రహ్మా కూర్చుని ఉన్నారు కదా. మంచి రీతిలో అర్థం చేయించాలి. బ్రహ్మా ద్వారా స్థాపన, ఎవరిది? బ్రాహ్మణులది. మళ్ళీ వారికి శిక్షణను ఇచ్చి దేవతలుగా తయారుచేస్తారు. మనం తండ్రి ద్వారా చదువుకుంటున్నాము. వారైతే అర్జునుడి గురించి భగవానువాచ అని రాసేసారు. ఇప్పుడు అర్జునుడు ఎవరు అన్నది ఎవరికీ తెలియదు. మనం బ్రహ్మా సంతానమైన బ్రాహ్మణులమని మీకు తెలుసు. ఒకవేళ ఎవరైనా - మేమైతే శివబాబా సంతానము, బ్రహ్మాతో మాకు సంబంధము లేదు అని అన్నట్లయితే మరి వారు దేవతలుగా ఎలా అవుతారు? బ్రహ్మా ద్వారానే అవుతారు కదా. శివబాబా - నన్ను స్మృతి చేయండి అని మీతో ఎలా, ఎవరి ద్వారా చెప్పారు? బ్రహ్మా ద్వారా చెప్పారు కదా. మీరు ప్రజాపిత బ్రహ్మాకైతే పిల్లలు కదా. బ్రహ్మాకుమారులుగా-కుమారీలుగా పిలువబడతారు. మనం బ్రహ్మా యొక్క సంతానము. మరి తప్పకుండా బ్రహ్మా గుర్తుకు వస్తారు. శివబాబా బ్రహ్మా తనువు ద్వారా చదివిస్తారు. బ్రహ్మా బాబా మధ్యలో ఉన్నారు. బ్రాహ్మణులుగా అవ్వకుండా దేవతగా ఎలా అవ్వగలరు. నేను ఏ రథంలోకైతే వస్తానో, వారిని కూడా తెలుసుకోవాలి. బ్రాహ్మణులుగా అవ్వాలి. బ్రహ్మాను బాబా అని అనకపోతే మరి బిడ్డగా ఎలా అయినట్లు. స్వయాన్ని బ్రాహ్మణులుగా భావించడం లేదు అంటే వారు శూద్రులు. శూద్రుల నుండి వెంటనే దేవతగా అవ్వడము కష్టము. బ్రాహ్మణులుగా అయి శివబాబాను స్మృతి చేయకుండా దేవతలుగా ఎలా అవ్వగలరు, ఇందులో తికమకపడే అవసరం కూడా లేదు. కావున ప్రారంభోత్సవం చేసేవారికి కూడా ఈ విధంగా అర్థం చేయించాలి - తండ్రి ద్వారా ప్రారంభోత్సవం జరిగిపోయింది. కేవలం తండ్రిని స్మృతి చేసినట్లయితే పాపాలు తొలుగుతాయి అని మీకు కూడా తెలియజేస్తాము. ఆ తండ్రే పతిత-పావనుడు, మళ్ళీ మీరు పావనంగా అయి దేవతలుగా అవుతారు. పిల్లలు ఎంతో సేవను చేయవచ్చు. చెప్పండి, మేము తండ్రి సందేశాన్ని ఇస్తాము. ఇప్పుడిక చేయండి, చేయకపోండి, మీ ఇష్టము. మేము సందేశాన్ని ఇచ్చి వెళ్ళాము. ఇంకే విధముగానూ పావనంగా అయ్యేది లేదు. ఎప్పుడు తీరిక లభిస్తే, అప్పుడు సేవ చేయండి. సమయమైతే ఎంతో లభిస్తుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. కొత్త-కొత్త సెంటర్లను వృద్ధి చేసేందుకు తమ సమానంగా తయారుచేసే సేవను చేయాలి. సెంటర్లు తెరుస్తూ వెళ్ళాలి.

ఒక్క చోట కూర్చుండిపోకూడదు.

2. పుష్పాల తోటను తయారుచేయాలి. ప్రతి ఒక్కరు పుష్పముగా తయారై ఇతరులను తమ సమానంగా పుష్పాలుగా తయారుచేయాలి. ఏ సేవలోనూ దేహాభిమానం రాకూడదు.

వరదానము:- సర్వ పదార్థాల ఆసక్తుల నుండి అతీతంగా అనాసక్త, ప్రకృతిజీత్ భవ

ఒకవేళ ఏ పదార్థమైనా కర్మేంద్రియాలను చంచలము చేస్తే అనగా ఆసక్తి భావము ఉత్పన్నమవుతుంది అంటే కూడా అతీతంగా అవ్వలేరు. కోరికలే ఆసక్తుల రూపము. కొంతమంది - కోరిక లేదు కానీ మంచిగా అనిపిస్తుంది అని అంటారు. మరి ఇది కూడా సూక్ష్మ ఆసక్తి, దీనిని సూక్ష్మ రూపంలో చెకింగ్ చేసుకోండి - ఈ పదార్థం అనగా అల్పకాలిక సుఖ సాధనం ఆకర్షితమైతే చేయడం లేదు కదా? ఈ పదార్థాలు ప్రకృతి సాధనాలు, ఎప్పుడైతే వీటి నుండి అనాసక్తులుగా అనగా అతీతంగా అవుతారో అప్పుడు ప్రకృతిజీతులుగా అవుతారు.

స్లోగన్:- నాది-నాది అన్న గందరగోళాలను వదిలి అనంతములో ఉండండి, అప్పుడు విశ్వ కళ్యాణకారి అని అంటారు.